# ఎన్డీఏ కూటమిదే విజయం

### -ప్రజా గళానికి పోటెత్తిన జనాభా
### -స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ చెయ్యనివ్వం
### -బాంబులకే భయపడలేనోడ్ని.. రాయి ఒక లెక్కా? : గాజువాక యువగళం సభలో చంద్రబాబునాయుడు

గాజువాక, ఏప్రిల్ 14, మేజర్‌న్యూస్: రానున్న ఎన్నికల్లో ఎన్డీఏ కూటమిదే విజయం తధ్యమని మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. గాజువాక లో జరిగిన ప్రజాగళం సభలో ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి విజయం సాధిస్తుందని ప్రజలు వైసీపీ ప్రభుత్వం చేస్తున్నా అరాచకాలపై మండిపడి విసుగు చెందిఉన్నారని వైసిపి ప్రభుత్వానికి చమర గీతం పాడే రోజులు దగ్గరపడ్డాయని చంద్రబాబు నాయుడు అన్నారు. విశాఖపట్నం అంటే ఎంతో మక్కువ అని హుద్ దూత్ తుఫాన్ సమయంలో పది రోజులు విశాఖలోనే మకాం వేసి పరిస్థితులు చక్కబట్టిన తర్వాతే వెళ్లాను అన్నారు. రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేయాలని విజన్ తో ఉన్నానని , విశాఖపట్నం కి సాఫ్ట్వేర్ రంగాన్ని తీసుకొచ్చిన ఘనత కూడా టిడిపి ప్రభుత్వం దే అని అన్నారు. హుద్ దూత్ సమయంలో ప్రజల్లో ఎక్కడున్నారో తెలియని జగన్మోహన్ రెడ్డికి ఇప్పుడు ఓటు ను అడిగే హక్కు ఉందా అని ప్రశ్నించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికులు గత మూడు సంవత్సరాలుగా నిరాహార దీక్షలు చేసినప్పటికీ కనీసం అటువైపు చూడని, ప్రైవేటీకరణ ఆపని జగన్మోహన్ రెడ్డికి గెలిచే అర్హత లేదన్నారు. ఎన్డీఏ కూటమి విజయం సాధించిన మరుక్షణమే స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగకుండా కాపాడుతామని చంద్రబాబు హామీ ఇచ్చారు. విశాఖపట్నం ఒకప్పుడు ఎంతో ప్రశాంతతగా ఉండేదని డ్రగ్స్, గంజాయి రవాణాలో మొదటి స్థానం కైవసం చేస్తుందన్నారు. వైసిపి ప్రభుత్వం అండదండతోనే విశాఖలో డ్రగ్స్ రవాణా కు అడ్డు అదుపు లేకుండా పోయిందన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వచ్చిన మరుక్షణమే విశాఖలో గంజాయి రవాణాను అరికడతామన్నారు. టిడిపి ప్రభుత్వంలో పెరగని కరెంటు, నిత్యవసర, పెట్రోల్ ధరలు వైసిపి ప్రభుత్వం హయాంలోనే మూడెంతులు పెరిగింది అన్నారు. విశాఖపట్నంలో ఇంటి పన్ను ఎప్పటికప్పుడు పెరుగుతుందని దీని ప్రజలు గుర్తు పెట్టుకోవాలన్నారు. డ్వాక్రా మహిళా సంఘాలకు ప్రత్యేక బజార్లు ఏర్పాటు చేస్తామని వాటి ద్వారా డ్వాక్రా మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను అమ్మే విధంగా ఏర్పాట్లు చేయిస్తామన్నారు. వాలం టీర్లకు పదివేల రూపాయలు జీతంతో పాటుగా వారిని స్కిల్ డెవలప్మెంట్ లో పర్మినెంట్ చేయిస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన మరుక్షణమే యువతకు ఉద్యోగాలు వచ్చే విధంగా చేస్తానన్నారు. గంగవరం పోర్ట్ కాలుష్యం బారిన పడిన గ్రామాలకు కాలుష్య నివారణ చర్యలు చేపడతామన్నారు. గంగవరం గ్రామ నిర్వాసితులకు జట్టి కడతా మన్నారు. గాజువాక నియోజకవర్గం లోనే మెడిటెక్ ఏర్పాటు చేశామని దానిలో ఎంతోమందికి ఉపాధి కల్పించిన ఘనత టిడిపి ప్రభుత్వం దే అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై జరిగిన రాయి దాడిని వెంటనే ప్రధాని నరేంద్ర మోడీ, నేను ఖండించానని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రయాణించే రహదారిలోనే కరెంటు లేకపోవడం విడ్డూరమని దీనిపై పోలీసు యంత్రాంగం, విద్యుత్ అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించే హక్కు ముఖ్యమంత్రికి ఉందని అయితే 24 గంటలు గడుస్తున్నా రాయి దాడి చేసిన వారిని పట్టుకో పోవడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. నేను బాంబులకే భయపడలేనోడ్ని రాయికి భయపడతానా అని సమాధానం చెప్పారు. 14 సంవత్సరాల సీఎంగా పనిచేసిన నాకే రాజకీయం నేర్పుతావా అని ప్రశ్నించారు.

రానున్న 100 రోజుల్లో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడుతుందని ప్రజల భవిష్యత్తు మేము చూసుకుంటాం జగన్ జైలుకు పంపించే విధంగా ఏర్పాట్లు చేస్తామన్నారు. యు వతకు ఉద్యోగాలు వచ్చే విధంగా అన్ని నోటిఫికేషన్లు విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. మే 13న జరగనున్న ఎన్నికలలో ఎంపీ అభ్యర్థిగా భరత్ ను, ఎమ్మెల్యే అభ్యర్థిగా పల్లా శ్రీనివాసరావును అధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. గాజు వాకలో ప్రజలను చూస్తుంటే ఎంతో ఉత్సాహం వస్తుందని రానున్న ఎన్నికల్లో విజయం తధ్యమని అనిపిస్తుందని చంద్రబాబు అన్నారు. ప్రజలందరూ వైసిపి పాలనకు చరమగీతం పాడే విధముగా రానున్న ఎన్నికల్లో తమ ఓటును ఎన్డీఏ కూటమికి వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రార్థించారు

## వైకాపా ప్రభుత్వ హయాంలో..
## గంజాయి, నేరస్తులకు అడ్డాగా ఏపీ

పాయకరావుపేట, ఏప్రిల్ 14, మేజర్‌న్యూస్: టీడీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రాన్ని ఐటీ రంగానికి అడ్డాగా మారిస్తే నేడు వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని నేరస్తులకు,గంజాయికి అడ్డగా మార్చారని పాయకరావుపేట లో జరిగిన ప్రజాగళం సభలో చంద్రబాబు నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ విదేశాల నుండి రాష్ట్ర అభివృద్ధికి పెట్టుబడులు తెస్తే.. జగన్మోహన్ రెడ్డి విదేశాల నుంచి విశాఖ పోర్టుకు 25 వేల కేజీల డ్రగ్స్‌ను తీసుకొచ్చారని అవి తాగిన యువత ఏమవుతారని ప్రశ్నించారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 9 సార్లు కరెంట్ బిల్లు, 3 సార్లు ఆర్టీసీ రేట్లను పెంచారని తెలిపారు.మద్యం రేట్లు విపరీతంగా పెంచి, నాసిరకం మద్యం అమ్ముతూ పేదల రక్తాన్ని జగన్ జలగలాగా పిలుస్తున్నాడని అడిగేవారు లేక ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారన్నారు. అన్న క్యాంటీన్లలో నిరుపేదలకు రూ. ఐదుకే భోజనం పెట్టే వారిని, వాటిని కూడా ఈ జగన్మోహన్ రెడ్డి రద్దు చేశాడని, రద్దు చేసే అధికారం ఎవరిచ్చారని ప్రశ్నించారు.పరిశ్రమల సైతం వెనక్కి వెళ్లిపోయాయని యువత భవిష్యత్తును,రాష్ట్రాన్ని జగన్మోహన్ రెడ్డి సర్వ నాశనం చేశాడని అన్నారు.టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సూపర్ సిక్స్ పథకాలు తోపాటు ఇల్లు లేని ప్రతి పేదవాడికి రెండు సెంట్లు స్థలం,హౌసింగ్ లోన్ తదితరులు సౌకర్యాలు అందిస్తామని తెలిపారు.ఒకప్పుడు ట్రాక్టర్ ఇసుక వెయ్యి రూపాయలు ఉంటే ఇప్పుడు 6000 కి అమ్ముతున్నారని,రాష్ట్రం లిక్కర్, ఇసుక,గ్రావెల్,మైనింగ్ మాఫియాలకు కేరాఫ్ అడ్రస్ గా మారిందని,రేపు టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అందరికీ ఉచితంగా ఇసుక ఇస్తామని తెలిపారు.పాయకరావుపేట కూటమి ఉమ్మడి అభ్యర్థి వంగలపూడి అనితను,అనకాపల్లి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ ను ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించవలసిందిగా ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు,పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను,జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ గెడ్డం బుజ్జి,జనసేన పట్టణ అధ్యక్షుడు ఆచంట నూకరాజు,గూటూరు శ్రీను,టిడిపి జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వాహనం వెనుక నుంచి..
## చంద్రబాబుపైకి రాయి విసిరిన ఆగంతుకుడు

గాజువాక, ఏప్రిల్ 14, మేజర్‌న్యూస్: టీడీపీ అధినేత చంద్రబాబు గాజువాక ప్రజాగళం సభలో ప్రసంగిస్తుండగా అనూహ్య సంఘటన చోటుచేసుకుంది. ఓ వ్యక్తి ప్రజాగళం వాహనం వెనుక వైపు నుంచి చంద్రబాబుపైకి రాయి విసిరి పారిపోయాడు. రాయి విసిరిన ఆగంతుకుడి కోసం పోలీసులు గాలిస్తున్నారు. దీనిపై చంద్రబాబు స్పందించారు. నిన్న సీఎం జగన్ పై చీకట్లో గులకరాయి పడిందని, ఇవాళ తనపై కరెంటు ఉన్నప్పుడే రాయి పడిందని అన్నారు. గంజాయి బ్యాచ్, బ్లేడ్ బ్యాచ్ రాళ్లు వేస్తున్నారని చంద్రబాబు ఆరోపించారు. విజయవాడలో జరిగిన డ్రామా గురించి కూడా తేలుస్తా అని హెచ్చరించారు. ఇవాళ తెనాలిలో పవన్ కల్యాణ్ పై కూడా చేతకాని పిరికిపందులు రాళ్లు వేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఎన్నికలప్పుడు నాపై కూడా రాళ్లు వేశారు అని చంద్రబాబు వెల్లడించారు. “నిన్న జగన్ సభ సమయంలో కరెంట్ పోయింది... సీఎం సభలో కరెంట్ పోతే ఎవరు బాధ్యత వహించాలి? జగన్ ఒకప్పుడు కోడికత్తి డ్రామా ఆడారు. బాబాయ్ హత్యను నాపైకి నెట్టాలని ప్రయత్నించారు” అంటూ చంద్రబాబు ధ్వజమెత్తారు. కాగా, రాయి పడడంతో చంద్రబాబు ప్రసంగం ఆపారు. వాళ్లు దొరికితే తరిమి తరిమి కొడతారు అంటూ హెచ్చరించారు. పోలీసులు ప్రజాగళం వాహనం వెనుక వైపునకు వెళ్లి వెదుకుతుండగా, దొరికాడా లేదా అని చంద్రబాబు అడిగారు. క్లేమోర్ మైన్స్ కే భయపడలేదు... ఈ రాళ్లకు భయపడతానా? అని వ్యాఖ్యానించారు.

## ఫిషింగ్ హార్బర్ లో కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణ ప్రచారం

(మొదటి పేజీ తరువాయి)

మొదటిగా ఫిషింగ్ హార్బర్ మీద దృష్టి పెట్టి సమస్యలు పరిష్కరిస్తారని, అన్ని సౌకర్యాలు కల్పిస్తారని హామీ ఇచ్చారు.ప్రతి ఒక్కరి దగ్గరికి వెళ్లి ఎమ్మెల్యే అభ్యర్థి కి గాజు గ్లాస్ గుర్తుపై, ఎంపీ అభ్యర్థి భరత్ కి సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. మత్స్యకార సంఘం నాయకులు ఆయన వెంట ఉండి అందర్నీ పరిచయం చేస్తూ జనసేనకు మద్దతు తెలుపాలని కోరారు. వంశీకృష్ణ నాయకత్వాన్ని బలపరుస్తామని నినాదాలు చేశారుకార్యక్రమంలో జనసేన, టీడీపీ, బీజేపీ శ్రేణులు, అధిక సంఖ్యలో అభిమానులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై దాడి దుర్మార్గపు చర్య

(మొదటి పేజీ తరువాయి)

మేమంతా సిద్ధం బస్సు యాత్రలో సీఎం పై జరిగిన దాడికి, ఎన్ ఏ డీ వైసీపీ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు నే వెన్నుపోటు పొడిచిన చంద్రబాబు కు దాడులకు పాల్పడడం అలవాటే అని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ని అంతమొందించడానికే కుట్ర చేసారని విమర్శించారు. టీడీపీ ఎన్ని కుట్రలు చేసిన, సీఎం భయపడరని అన్నారు. రాష్ట్ర ప్రజలంతా సీఎం వైపే ఉన్నారని, ప్రజలే ఆయన్ని రక్షించుకుంటారని తెలియజేసారు. సార్వత్రిక ఎన్నికల్లో 175 కి 175 సీట్లు వైసీపీ సాధిస్తుందని అన్నారు. వైసీపీ సభలకు జనం నుంచి వస్తున్న స్పందనను ఓర్వలేక దాడులకు పాల్పడుతున్నారని విమర్శించారు. భౌతిక దాడులకు పాల్పడడం వైసీపీ సంస్కృతి అని అన్నారు. విష సంస్కృతి విడనాడితే టీడీపీ కే మంచిదని హితవు పలికారు. టీడీపీ దుర్మార్గపు చర్యలను ఖండిస్తున్నామన్నారు. జీవీఎంసీ డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ మాట్లాడుతూ టీడీపీ అధినేత చంద్రబాబు నెత్రుత్వంలోనే దాడులు జరిగాయాని ఆరోపించారు. ఓట్లు కోసం టిడిపి విష రాజకీయాలకు పాల్పడుతున్నా రని విమర్శించారు. రాష్ట్రంలో వైసీపీ క్లీన్ స్వీప్ చేస్తుందని, టీడీపీ తుడుచుపెట్టుకుపోతుందన్నారు. నిరసన కార్యక్రమంలో మహిళా కార్యకర్తలు చంద్రబాబు చిత్రాన్ని దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో 14 వార్డులకు సంబందించిన కార్పొరేటర్లు, నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు

## బండారును హెచ్చరించిన చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)

మాజీ మంత్రి బండారు కలుసుకోగా వీరిద్దరి మధ్య చంద్రబాబు బస్సులో జరిగిన చర్చలలో బండారు తీరుపై చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారని సమాచారం. కాగా, బండారు సత్యనారాయణమూర్తి.. తన కుమారుడు అప్పలనాయుడుకు పెందుర్తి టిడిపి నియోజకవర్గ ఇన్చార్జిగా నియమించాలని కోరినట్లు దీనిపై చంద్రబాబు ఒప్పుకోక పోవడంతో కీనుక వహించిన బండారు... బస్సు నుండి దిగి పోయినట్లు తెలుస్తుంది. దీంతో బండారు కీనుక వహించి అక్కడ నుండి ఇంటికి చేరారని అంటున్నారు. ఇటీవల వెన్నెల పాలెం లో పెందుర్తి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులతో బండారు సమావేశం నిర్వహించి ఈ సమావేశంలో తాను రాజకీయాల నుండి పూర్తిగా తప్పుకుంటున్నానని దీనికి నాయకులు కార్యకర్తలు మద్దతు కావాలని అంటూ సమావేశం నిర్వహించిన విషయం విదితమే . అయితే మరో మారు పెందుర్తి నియోజకవర్గం స్థాయి పార్టీ నాయకులు, కార్యకర్తలతో సోమవారం బండారు ఇంటివద్ద సమావేశం నిర్వహించడానికి ఏర్పాట్లు చేసి పత్రికా ప్రకటన కూడా జారీ చేశారు. గాజువాకలో బండారు చంద్రబాబును కలిసిన తర్వాత బయటకు వచ్చి సీరియస్ గా ఇంటి ముఖం పట్టి రేపటి సమావేశాన్ని రద్దు చేస్తున్నట్లు నాయకులతో బండారు చెప్పినట్లు తెలిసింది. సోమవారం వెన్నెలపాలెం లో జరగాల్సిన తెలుగుదేశం పార్టీ పెందుర్తి నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు సమావేశం వాయిదా విషయమై చంద్రబాబుకు బండారు కు మధ్య జరిగిన చర్చల విషయంపై బండారు నోరు విప్పితేనే అసలు విషయాలు తెలిసే అవకాశాలు ఉన్నాయి. ఇటీవల బండారు కు మాడుగుల నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్ కేటాయింపు జరిగే అవకాశం ఉందని మీడియాలో అనేక వార్తలు వస్తున్నాయి. అయితే వీటిపై టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు మాత్రం ఈరోజు సమావేశంలో మాట్లాడినట్టుగా లేదని తెలుగుదేశం శ్రేణులు అంటున్నాయి. ఆదివారం నాడు రాష్ట్ర తెలుగుదేశం పార్టీలో అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గం లో ముఖ్య నాయకులకు ప్రత్యేక పదవులు కట్టబెట్టారు. ఈ విషయంలో బండారుని మాత్రం పూర్తిగా వెనక కు తోసేశారు. ఇటీవల కాలంలో బండారు , ఆయన కుమారుడు చేస్తున్న వ్యవహారాలపై టిడిపి అధిష్టానం గుర్రుగా ఉందని విషయం మరో వారు స్పష్టమైనది.

## ఏపీ సీఎస్, డీజీపీలను మార్చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

ప్రశ్నిం చారు. విజయవాడలో జరిగిన సంఘటన ఏపీ ప్రభుత్వం వైఫల్యమేనని కూడా ఆమె ఆరోపించారు. పోటీలో ఉన్న అభ్యర్థులకు కూడా ఇక్కడ రక్షణ లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎస్, డీజీపీని తక్షణమే విధులు నుంచి తప్పించాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యానికి విఘాతం కల్గిస్తే సహించకూడదని, తమ ఎన్నికల ప్రచారంలో కూడా అధికారులు అడుగడుగునా అడ్డుకుంటున్నారని స్పష్టం చేశారు. ఇప్పటికైనా ఏపీలో శాంతి భద్రతలు కాపాడేందుకు ఎన్నికలు కమిషన్ (ఈసీ) కలుగజేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## నేటి నుంచి చేపల వేట బంద్

(మొదటి పేజీ తరువాయి)

గ్రామాలున్నాయి. సుమారు 90 వేల జనాభా ఉండగా, 28 చేపల రేవులున్నాయి. సముద్రంలో వేటచేసే మత్స్యకారులకు చేపలు, రొయ్యలే ప్రధాన జీవనాధారం. వీటి సంపద లభించాలంటే వీటి ఉత్పత్తి పెరగాలి, తద్వారా మత్స్యకారులకు ఉపాధి లభిస్తుంది. దీన్ని పరిగణనలోకి తీసుకుని మత్స్యసంపద సంతానోత్పత్తి జరిగే ఏప్రిల్, మే, జూన్ నెలల్లో 61 రోజులను వేట నిషేధంలో పెడతారు. ఈ సమయంలో మత్స్యకారులు సంప్రదాయ తెప్పలతో మాత్రమే వేటకు వెళ్లాలి. మర, ఇంజిన్ తెప్పలను వినియోగిస్తే నేరం చేసినట్లే. జిల్లాలో 2284 తెప్పలుంటే, ఇందులో 1955 ఇంజిన్, 329 కర్ర తెప్పలున్నాయి. ఇంజిన్ తెప్పలున్న మత్స్యకారులు ఈ రెండు నెలల పాటు ప్రత్యామ్నాయ ఉపాధిని వెతుక్కోవాలి. ఈ ఏడాది ఎన్నికల జరుగుతుండగా, కోడ్ నేపథ్యంలో మత్స్యకారుల గణన జరుగుతుందా లేదాని చూడాలి. గతేడాది సుమారు 11వేల మంది మత్స్యకారులు చేపల వేటకు దూరంగా ఉన్నట్లు గుర్తించారు. అయితే ప్రభుత్వం ఇచ్చే రూ. 10 వేల పరిహారం మాత్రం అందరికీ చేరలేదు. బ్యాంకు ఖాతాలు, ఆధార్‌లోని తప్పిదాల పేరిట సుమారు 300 మందికి ఇప్పటికి లబ్ధి అందలేదు. ఏటా ఇలాంటి సమస్య ఉంటున్నా అధికారులు తగిన పరిష్కారం చూపకపోవడంతో మత్స్యకారులకు ఇబ్బందులు తప్పడంలేదు. చేపల విరామాన్ని పక్కాగా అమలు చేస్తామని మత్స్యశాఖ జిల్లా అధికారి ప్రసాద్ చెప్పారు.

రెండు నెలలపాటు ఇంజిన్, మర పడవలతో వేట చేయడం నిషేధం. దీన్ని అతిక్రమిస్తే చర్యలుంటాయి. కర్ర తెప్పలకు ఏ ఆంక్షలు ఉండవు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ ఉండటంతో వేటకు దూరమయ్యే మత్స్యకారుల గణన చేయడానికి ఇంతవరకు ఏ ఆదేశాలు రాలేదని, నిషేధం పక్కాగా అమలు చేసేలా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు.

## ఎదురుపడ్డ ప్రత్యర్థులు

(మొదటి పేజీ తరువాయి)

తారసపడితే ఎలా ఉంటుంది? ఆదివారం సరిగ్గా ఇదే జరిగింది. స్థానిక 75 వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించేందుకు మంత్రి అమర్నాథ్ బయలుదేరారు. గాజువాకలోని హొటల్ వంటిల్లు సమీపంలోకి రాగానే తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పల్లా శీను అక్కడ ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. తన వాహనంలో వెళ్తున్న అమర్నాధుని చూసి పల్లా పలకరించారు. వెంటనే అమర్నాథ్ తన వాహనం దిగి పల్లా శ్రీను దగ్గరికి వెళ్లి కరచాలనం చేశారు. ఈ దృశ్యం అక్కడున్న వారందరినీ ఆకట్టుకుంది.

## వైసీపీ పాలనకు చరమగీతం

(మొదటి పేజీ తరువాయి)

జగన్మోహన్ రెడ్డి పాలనకు తొందర్లోనే ప్రజలు చరమ గీతం పాడనున్నారని చెప్పారు. రాబోయే టిడిపి – జనసేన – బీజేపీ కూటమి ప్రభుత్వంలో అభివృద్ధితో పాటు ఇప్పటి కంటే మెరుగ్గా పేదలకు సంక్షేమ పథకాలను అందిస్తామని వివరించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 3 సిలిండర్లు, ఎంతమంది పిల్లలున్నా అందరికీ ఏడాదికి 15 వేల వంతున అందజేస్తామని తెలిపారు. అధికారంలోకి రాగానే 4 వేల పెన్షన్ తో పాటు బీసీలకు 50 ఏళ్లకే పెన్షన్ ఇవ్వనున్నామని ప్రకటించారు. ప్రచారంలో టిడిపి ఇంచార్జీ కోరాడ రాజబాబు, స్థానిక జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## అమ్మలగన్న అమ్మ.. నూకాలమ్మా.. కాపాడమ్మా..



(మొదటి పేజీ తరువాయి)

కొత్త అమావాస్య మహొత్సవాల్లో భాగంగా మొదటి ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారి దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. దేవస్థానం ఆవరణలో వంటలు వండుకొని అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. దేవస్థానం ఆధ్వర్యంలో క్యూ లైన్ లో భక్తులకు త్రాగునీరు, చల్లని మజ్జిగ పంపిణి చేసారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పలు శాఖల సిబ్బంది సంయుక్తంగా తగు జాగ్రత్తలు తీసుకున్నామని ఆలయ అధికారులు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆలయం పరిసర ప్రాంతాలను, క్యూలైన్లను పరిశీలించిన దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ ఎన్ సుజాత, ఆలయ సహాయ కమిషనర్ బండారు ప్రసాద్, ఆలయ సిబ్బంది, భక్తులు తదిరులు పాల్గొన్నారు.

## మహనీయుడు అంబేద్కర్: రెవెన్యూ మంత్రి ధర్మాన

(మొదటి పేజీ తరువాయి)

ఆవశ్యత పౌరులందరికీ ఉంది. ఇలాంటి మహనీయులు వారు నిర్వహించిన పాత్ర ముఖ్యంగా ఈ దేశానికి రాజ్యాంగ కమిటీకి అధ్యక్షులుగా ఓ గొప్ప రాజ్యాంగాన్ని అందించారు. ప్రపంచంలో అనేక దేశాలలో రాజ్యాంగాలు ఉన్నాయి. కానీ అవి పదిహేను సంవత్సరాలకో ఇరవై సంవత్సరాలకో ముప్పై సంవత్స రాలకో రాజ్యాంగాలను మార్చు కోవాల్సి వచ్చింది. రద్దు చేసుకోవాల్సి వచ్చింది. కానీ భారత దేశంలో కనుక మీరు చూసుకున్నట్లైతే 75 సంవత్సరాలు పూర్తయినా కూడా ఈ రాజ్యాంగం మిగతా 2లోచెక్కు చెదరలేదు.అనేక ఇతర దేశాలకు ఆదర్శంగా నిలిచింది. దానికి కారకులు అంబేద్కర్. ఈ దేశ స్థితిగతులు పూర్తిగా అధ్యయనం చేసి ఇక్కడున్నటువంటి దేశప్రజలంతా సమసమాజ జీవనాన్ని కొనసాగించేందుకు ఎలాంటి ఏర్పాటు ఉండాలి. ప్రాంతాల మధ్య వ్యత్యాసాలు తగ్గేందుకు ఎలాంటి ఏర్పాటు ఉండాలి రాజ్యాంగంలో.. పొందుపరిచారు. పౌరులు స్వేచ్ఛగా జీవించేందుకు సంబంధించిన ఏర్పాటు ఈ రాజ్యాంగంలో పొందు పరిచారు కనుకనే ఇది ఇప్పటికీ ఇంకెప్పటికీ స్థిరంగా ఉండేటటువంటి రాజ్యాంగం.ఇలాంటి రాజ్యాంగ రచనకు ప్రధాన కారకులు అయినటువంటి,కమిటీకి అధ్యక్షులు అయినటువంటి అంబేద్కర్ ను ఎవ్వరైనా స్మరించుకోకుండా ఉండలేరు. మన రాష్ట్రం వరకూ వస్తే.. గత 75 ఏళ్లూ పాలన సాగినా, రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణం అయిన పాలన అందిస్తున్నాం. ఈ ఐదేళ్లలో అంబేద్కర్ ఆశయ సాధనకు అనుగుణం అయిన పాలన సాగిందని, సుదీర్ఘ కాలం శాసన సభ్యునిగా అలానే ప్రభుత్వంలో వివిధ హోదాలలో బాధ్యతలు నిర్వర్తించిన వ్యక్తిగా ఘంటాపథంగా చెప్పగలను. అభిప్రాయపడుతున్నాను.కేవలం రాజ్యాంగంలో ఉన్నటువంటి ప్రాథమికం అయిన సూత్రాలనే కాక ఇతర అంశాలను దేశంలో ఉన్న ప్రభుత్వాలు కానీ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వాలు కానీ అంత ప్రాధాన్యం ఇవ్వలేదు. ప్రాథమిక సూత్రాలకు అంత ఇంపార్టెన్స్ ఉంది. అలానే ఆదేశిక సూత్రాలకూ అంతే ఇంపార్టెన్స్ ఉంది. ఆదేశిక సూత్రాలను పాటించనటువంటి సందర్భాన ప్రభుత్వాలు,సంస్థలు,పౌరులు,ఇతరత్రా వాటిపై న్యాయ వ్యవస్థలో పోరాటం చేసి సంబంధిత ఫలాలు పొందిన సందర్భాలు ఉన్నాయి. ఇప్పటిదాకా ఆదేశిక సూత్రాల అమలులో ప్రజల చేత ఎన్నికైన ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తూ ఉన్నాయి. దాని వల్ల సమాజానికి ప్రయోజనం ఉండదు. సమాజంలో ఉన్నటువంటి అన్ని వర్గాల ప్రజల ఆవేదనలూ,ఆక్రోశాలూ,నిస్పృహలనూ తొలగించేందుకు అవసరం అయిందే ఈ రాజ్యాంగం. ధనిక,బీద వర్గాల మధ్య తారతమ్యాలు తొలగించాల్సిన బాధ్యత ఇవాళ అందరిపైనా ఉంది. అన్ని వర్గాల సుఖ సంతోషాలనూ కోరి పనిచేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. రాజ్యాంగ స్ఫూర్తిని చాటుకుంటూ పనిచేయాల్సిన బాధ్యత అందరిపై ఉంది. అది లేని నాడు వ్యత్యాసాలు తగ్గించలేం. అని మంత్రి ధర్మాన పేర్కొన్నారు.

## సీఎం జగన్‌పై రాళ్ల దాడి పిరికిపంద చర్య

(మొదటి పేజీ తరువాయి)

అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్ రాజు అన్నారు. శనివారం ఉదయం కురుపాం నియోజకవర్గం జి యం వలస మండలం పిటి మండల గిరిజన గ్రామంలో శ్రేణులతో కలిసి సీఎంపై దాడి పట్ల నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఇది పిరికిబంధ చర్య గా అభివర్ణించారు. శనివారం రాత్రి సీఎం జగన్ పై రోడ్ షో కార్యక్రమంలో గుర్తు తెలియని వ్యక్తులు రాళ్ల దాడి చేసి నుదుట గాయపరిచిన విషయం తెలిసిందే. దాడిని నిరసిస్తూ వైఎస్ఆర్సిపి నాయకులు ముక్త కంఠంతో వేరువేరు సందర్భాలలో ఖండించారుగుమ్మ తనుజారాణి..(అరుకు పార్లమెంట్ వైఎస్ఆర్సిపి అభ్యర్థిని) సీఎం జగన్ పై రాళ్ల దాడి ఘటన అత్యంత బాధాకరమని ప్రజాస్వామ్యవాదులంతా దీన్ని ఖండించాలని, రాజకీయంగా జగన్ ను ఎదుర్కోలేక భౌతిక దాడులకు తెగబడటం అనాగరికమని అన్నాంఅలజంగి జోగారావు (పార్వతిపురం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి అభ్యర్థి ఎన్డీఏ కూటమి పక్షాలు ఖబర్దార్. సీఎం జగన్ పై జరిగిన భౌతిక దాడులను ఖండిస్తున్నాం నిజంగా ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్నామా లేదా అన్న అనుమానం కలుగుతుంది. ఇదే మరలా మరొక్కసారి రిపీట్ అయితే తమ పార్టీ పరంగా రియాక్షన్ కచ్చితంగా ఉంటుందని హెచ్చరించారుపాముల పుష్ప శ్రీవాణి ( కురుపాం నియోజకవర్గ వైసిపి అభ్యర్థిని).. సీఎం జగన్ మోహన్ రెడ్డి సిద్ధం రోడ్ షోలకు ప్రజలు తండోపతండాలుగా వచ్చి ఆదరణ చూపిస్తుంటే వారు లేక పచ్చపార్టీ రౌడీ మూకలు చంద్రబాబు డైరెక్షన్లో భౌతిక దాడులకు బరితెగించారని ఆరోపించారు. రాజకీయ దాడులకు జగన్ భయపడాలా అని ప్రశ్నించారు. విపక్షాల బరితెగింపును రాష్ట్ర ప్రజలంతా ముక్త కంఠంతో ఖండించి రానున్న ఎన్నికల్లో ఎన్డీఏ కూటమికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

## జగన్ పై దాడికి నిరసనగా.. నల్ల బ్యాడ్జీలతో ప్రదర్శన



విశాఖపట్నం, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్ :సీఎం జగన్ పై రాళ్లు దాడికి నిరసనగా వైసిపి మండల(36, 38, 39 వార్డులు) అధ్యక్షురాలు కొల్లి సింహాచలం ఆధ్వర్యంలో 39వ వార్డు, లక్ష్మీ టాకీస్ జంక్షన్ లో వున్న వైసిపి వార్డు పార్టీ కార్యాలయం ఎదుట నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కొల్లి సింహాచలం మాట్లాడుతూ, సీఎం జగన్ పై రాళ్లు దాడి దుర్మార్గపు చర్య అని అన్నారు. ఓట్లు కోసం టిడిపి విష రాజకీయాలకు పాల్పడుతున్నా రని విమర్శించారు. రాష్ట్రంలో వైసిపి క్లీన్ స్వీప్ చేస్తుందని, టీడీపీ తుడుచు పెట్టుకుపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## కూకటివేళ్లతో టీడీపీని
## పెకలించడం ఖాయం

విశాఖపట్నం, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్ :కూకటి వేళ్ళతో తెలుగుదేశం పార్టీని పెకలించి వేయడం ఖాయ మని, ప్రజా దరణలో దూసుకు పోతున్న జగన్మోహనరెడ్డిపై దాడులు చేస్తే సహించేది లేదని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు.భీమిలి నియోజకవర్గం మజ్జివలస లో ఆదివారం సాయంత్రం జరిగిన మేము సిద్ధం సభకు అయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు డబ్బు మదం తో ఎన్నికలనుఒక తంతులా మార్చాలని భావిస్తున్న వారికీ తగిన బుద్ధి చెప్పాలని అయన కోరారు.స్టీల్ ప్లాంట్ ప్రైవేటికరణకు వ్యతిరేఖంగా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసిన వ్యక్తి రాజీనామా ను స్పీకర్ అమోదిస్తే న్యాయ స్థానానికి వెళ్లి గగ్గోలు పెట్టారని అన్నారు. ఊసరవెల్లి రాజకీయం తగదని అయన అన్నారుఈ సభలో రాజ్యసభ సభ్యులు, వైస్సార్సీపీ రీజినల్ కో ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ సంక్షేమ అభివృద్ధి సంక్షేమ రంగాలలో తండ్రిని మించిన తనయుడిలా పరిపాలన చేస్తున్నారని అన్నారు. ప్రతీ పేదవానికి వైద్యం విద్య లను ఎక్కడా అవినీతి లేకుండా జగనన్న పాలన చేసారన్నారు. ప్రతిపక్ష నేత చంద్రబాబు మళ్ళీ మోసకారి హామీలతో ప్రజల ముందుకు వస్తున్నారని అయన అన్నారు. వాలంటీర్లపై నిన్న ఏవిధంగా ఇబ్బందులు పాల్జేసి అవ్వాతాతలను ఇబ్బంది పెడతారని అయన అన్నారు.రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీ లను,మూడు పోర్టులను 13 వేల సచివాలయాలు,10 వేల రైతు భరోసాకేంద్రాలు నిర్మించింది జగన్ మోహన్ రెడ్డి అని అయన అన్నారువిశాఖ వైస్సార్సీపీ అభ్యర్థి డాక్టర్ శ్రీమతి బొత్స ఝాన్సీ లక్ష్మి మాట్లాడుతూ కరోనా కష్టం వచ్చి రెండేళ్లు దేశాన్ని కుదిపినా రాష్ట్రంలో ఎక్కడా సంక్షేమ ఫలాలు ఆగకుండా అందించిన ఘనత జగనన్నదని అన్నారు. భీమిలి నియోజక వర్గంలో ఈ అయిదేళ్లలో ఒక్క పైసా అవినీతి జరగకుండా పేదలకు ఆర్థిక ఫలాలు అందించామని గుర్తు చేశారు.జగన్మోహన్ రెడ్డి పై భౌతిక దాడులకు ప్రతి పక్షాలు ప్రోత్సహించడం సరి కాదన్నారు. ప్రజలు గమనిస్తున్నారాని ఆమె అన్నారు. వాలంటీర్ లపై ఈ విధమైన దుష్ప్రచారం తగదని అన్నారు. మళ్ళీ జగన్మోహన్ రెడ్డి సీఎం అయితే గడప గడప కు నేరుగా ప్రభుత్వ పథకాలు అందిస్తామన్నారు. పరిపాలన రాజధాని విశాఖ ఐతేనే ఉత్తరాంధ్ర వెనుకబాటుతనం పోతుందన్నారుజగన్మోహన్ రెడ్డిని గెలిపిస్తే పేదలు గెలిచినట్టనిభీమిలి ఎమ్మెల్యే వైసీపీ అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. విశాఖ రాజధాని అయితే భీమిలి అభివృద్ధి చెందుతుందన్నారు.విశాఖ పరిపాలన రాజధాని అయితేఈ ప్రాంతప్రజల జీవన ప్రమాణ స్థాయి పెరుగుతుందన్నారు. పిల్లల భవిష్యత్ బంగారుమయం అవుతుందన్నారు. గంటా కు ఓటమిని అవంతి రుచి చూపిస్తాడని అయన అన్నారు.ఎంపీపీ వాసురాజు, జిల్లా వ్యవసాయ మండల్ చైర్మన్ పెద్దబాబు గారు, యలమంచిలి సూర్యనారాయన (%మాఎఎ% చైర్మన్ బోను బంగారు నాయుడు,కన్వీనర్ శరగడ రఘునాథరెడ్డి, పార్టీ ప్రేసిడెంట్ గాడు శ్రీను,సర్పంచ్ మజ్జివలస తుపాకుల ఆదిలక్ష్మి,సర్పంచ్ లక్ష్మి పురం లచుపల్లి జగదీశ్వరుడు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## ఉత్తరం' టీడీపీ ఎన్నికల
## పరిశీలకుడిగా సీతంరాజు



విశాఖపట్నం, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్ :విశాఖ ఉత్తరం తెలుగుదేశం పార్టీ ఎన్నికల పరిశీలకులుగా సీతంరాజు సుధాకర్ ను నియమిస్తూ రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు కె. అచ్చెన్నాయుడు ఒక ప్రకటనను విడుదల చేశారు. దక్షిణ నియోజకవర్గంనకు చెందిన సీతంరాజు సుధాకర్ ఇటీవల టిడిపిలో చేరారు. ఆయన్ని విశాఖ ఉత్తరం ఎన్నికల పరిశీలకుడిగా నియామకం చేశారు.

## 24న అవంతి నామినేషన్ దాఖలు

### నేడు మజ్జి వలసలో వైసిపి సభ



భీమునిపట్నం,ఏప్రిల్ 14, మేజర్ న్యూస్ : ఈ నెల 24 వ తేదీ మధ్యాహ్నం1 గంట కు నామినేషన్ దాఖలు చేయనున్నట్లు స్థానిక వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తం శెట్టి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక క్యాంప్ కార్యాలయంలో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సిఎం జగన్ మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలే తమను గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వ హయాంలో పరిపాలన వికేంద్రీ కరణ జరిగిందని వివరించారుకో వి డ్ సమయంలోప్రజల ఆరోగ్యాన్ని కాపాడటంలో వాలంటీర్ వ్యవస్థ ప్రధాన భూమిక పోషించినట్లు తెలిపారుఎవరు ఎన్ని కుట్రలు చేసినావైసిపి దే విజయం అని జోస్యం చెప్పారు. ఈ నెల 14 వ తేదీ సాయంత్రం 4 గంటలకు మండలంలోని మజ్జి వలస లోజరుగు వైసిపి సభను జయప్రదం చేయాలని కోరారు.విలేకరుల సమావేశంలో ఎం పి పి, డి వాసు రాజు, వైస్ ఎం పి పి బోని బంగారు నాయుడు,జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ డి పెద బాబు,ఎ ఎం సి చైర్మన్ యలమంచిలి సూర్య నారాయణ, పార్టీ మండల అధ్యక్షులు గాడు శ్రీనుతది తరులు పాల్గొన్నారు.

## వాకర్స్‌తో వాసుపల్లి..
## సెల్ఫీలు తీసుకున్న యువత



విశాఖపట్నం, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్ :జీవీఎంసీ 31 వ వార్డు వైయస్సార్ సెంటర్ పార్క్ లో ఆదివారం ఉదయం దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ వాకింగ్ చేశారు. వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బి రాజు పాత్రుడు ఆధ్వర్యంలో వాసుపల్లి కాసేపు వాకర్స్ తో ముచ్చటించి ఫ్యాన్ గుర్తుకి ఓటు వేసి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవాలని అభ్యర్థించారు. వాసుపల్లి తో ఫోటోస్, సెల్ఫీలు దిగడానికి యువత ఎగబడ్డారు. మళ్లీ మా కాబోయే ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ అని, మా ఓటు వైసీపీకే వేస్తామంటూ అక్కడి యువత, క్రీడాకారులు, మహిళలు, సీనియర్ సిటిజన్ లు తెలియజేశారు. అనంతరం విశాఖ వాకర్స్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మజ్జిగ చలివేంద్రాన్ని ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యంగా ఈ పార్క్ ప్రైవేట్ వ్యక్తులు చేతుల్లోకి వెళ్లకుండా వైసీపీ ప్రభుత్వంలో ఇంత అద్భుతమైన వాకింగ్ ట్రాక్ తో కూడిన పార్కును ఏర్పాటు చేసి ఆధునికరించారన్నారు. అందుకే ఈ పార్కు వైయస్సార్ పేరు పెట్టడం జరిగిందని వెల్లడించారు. మీ అమూల్యమైన ఓటుతో అధికారంలోకి రాగానే ఇక్కడి స్థానిక వాకర్సు యువత అడిగిన విధంగా మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాము మాస్టర్, శరగడం వెంకట్రావు, శ్యాం ప్రసాద్, ఢిల్లీరావు, ఎన్ ఎస్ ఎన్ రెడ్డి, ఎస్ ఎస్ వాసు, వైసీపీ నాయకులు బొడ్డేటి కిషోర్ నీలకంఠం పాత్రుడు పాల్గొన్నారు



సూర్య



## ప్రజాస్వామ్యంలో హింసకు తావు లేదు

### అరకు ఎమ్మెల్యే శెట్టి. పాల్గుణ



పాడేరు, ఏప్రిల్ 14,మేజర్ న్యూస్ :ప్రజా స్వామ్యంలో హింసకు తావులేదని,ముఖ్యమంత్రి జగన్ పై రాళ్ల దాడిని తీవ్రంగా కండిస్తున్నానని అరకు ఎమ్మెల్యే శెట్టి. పాల్గుణ స్పష్టం చేశారు.పాడేరు లో తన నివాస కార్యాలయంలో ఆదివారం మీడియా సమావేశం ఏర్పాటు చేసి అయన మాట్లాడుతూ...సీఎం వైయస్ జగన్ పై పెరుగుతున ప్రజా ఆధరణ, ప్రజాభిమానం చూసి ఓర్వలేక రాళ్లతో దాడి చేసిన పచ్చ రౌడీలు, జనసేన గుండాల పనేనాని దీన్ని తీవ్రంగామీడియా ద్వారా ఖండిస్తున్నామని అన్నారు.నిన్న సీఎం జగన్మోహన్ రెడ్డి పై రాళ్ల దాడి చేయడం హేలన మైన చర్యఅని,రాజకీయ విభేదాలు ఎప్పుడు హింసాత్మకంగా మారకూడదని, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్నామన్న విషయంమనం మరిచిపోయా ఇలా దారుణంగా దాడులకు తెగబడ్డం ఎంత వరకు సమంజసమని ప్రశించారు.పరస్పర గౌరవాన్ని కాపాడుకోవాలని,ఇలాంటి నీచమైన దిగజారుడు ఒక పిరికిపంద చర్య అవుతుందని, జనాక్షేత్రంలో అడుగడుగున నీరాజనాలు అందుకుంటున్న బస్సు యాత్రను రాజకీయ ప్రత్యర్ధులు తట్టుకోలేక ఒక పథకం ప్రకారం హత్యాయత్యానికి పాల్పడ్డారని ఆరోపించారు. విధమైనటువంటి దుశ్చర్యలకు పాల్పడుతున్న పచ్చ పార్టీలకు భూ స్థాపితం అయ్యే రోజులు దగ్గర పడిందని అన్నరు.రాష్ట్ర ముఖ్యమంత్రి పై జరిగిన దాడిపై ఎన్నికల సంఘం నిష్పక్షపాతంగా విచారణ చేపట్టి బాధ్యులైన వారినికఠినంగా శిక్షించాలని డిమా%శ్%డ్ చేశారు. మీడియా సమావేశ కార్యక్రమంలో ఆంధ్ర రాష్ట్ర వైసీపీ ప్రధాన కార్యదర్శిజర్సింగి. సూర్యనారాయణ,చింతపల్లి మండల మాజీ ఎంపీపీ వంతాల. బాబురావు పాల్గొన్నారు.

## పాడేరులో మృత శిశువు కలకలం



పాడేరు, ఏప్రిల్ 14,మేజర్ న్యూస్ :లముక్కు పచ్చలరని పసికందు అమ్మ ఒడిలో వెచ్చగా నుండాలిసిన ఆ పసి కూన ఏ పాపం చేసిందో లేక మాతృ మూర్తి అనిపించుకోవడానికి సిగ్గు పడిందో తెలియదు గాని మానవ సమాజం తల దించుకొనేలా తల్లి వ్యాహరించిన తీరు పలువురికి కన్నింటి పర్యాంతనికి గురి చేసిన విధారక సంఘటన పాడేరు పట్టణంలో చోటు చేసుకొంది....పాడేరు లో మృత శిశువు కలకలం... కుక్కలు పీకి సగం వదలెసిన మృత కళేబరం స్థానికులకు భయందోలనకు గురౌఔతున్న పరిస్థితి ఏర్పడింది.... దీనికి సంబందించిన వివరాలు ఇలా ఉంది.....పాడేరు జిల్లా ఆసుపత్రి లో ప్రసుతి జరిగిందో లేదా బయట ఎక్కడైనా ప్రసుతి జరిగిందో తెలియదు గాని సాయి బాబా గుడికి నక్కల పుట్ కి మధ్యలో ఉన్న పెట్రోల్ బంక్ సమీపంలో ఆదివారం మధ్యనం కుక్కలు నోటి వెంట మృత శిశువు తీసుకోని వస్తున్నా దృశ్యం పలువురి కంట పడింది గమనించిన స్థానికులు కుక్కలను తరిమె క్రమంలో సగం తినేసిన సగ భాగం ఉన్న కాళేబరం కనిపించింది.. దింతో భయందోళనకు గుర్తై మీడియా దృష్టిలో తీసుకోని వచ్చారు. వెళ్లి చూడగా మృత దేహం చిదిమేసి మండెం మాత్రమే భైర్లు కామ్మే దృశ్యం కనిపించింది.. శుక్రవారం, శనివారల్లో పుట్టిన పసి కందు మాదిరిగా కనిపిస్తుంది. బిడ్డ పుట్టినప్పుడు బొడ్డు లో పెట్టె క్లిపు కూడా అలాగే ఉండడం, శరీరం కూడా అప్పుడే పుట్టిన బిడ్డ మాదిరిగా ఉంది.. పాద చారులు చూసి అయ్యో పాపం అంటూ కన్న తల్లికి శాపానర్థలు పెట్టి

### స్మశాన స్థలం ఆక్రమణ దారున్ని

## అడ్డుకున్న మత్స్యకారులు

### మత్స్యకారుల స్మశానంలో బార్ అండ్ రెస్టారెంట్



భీమునిపట్నం, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్ : భీమిలి బీచ్ రోడ్డు లో డైట్ హాస్టల్ ఎదురుగా సముద్ర తీరం జలగెడ్డ స్మశానంలో ఓ ప్రబుద్రుడు ఆక్రమించి అందులో బార్ అండ్ రెస్టారెంట్ నడపడం ఎగువపేట గ్రామాభివృద్ధి సంఘం అడ్డుకున్నారు. అంతేంటిక్ కిచెన్ అండ్ బార్ యజమాని తన హెూటల్ వెనక స్మశాన వాటికను సీవ్యూ ఉందని అందులో శవగుట్టలను చదును చేసి రాత్రివేళ నడుపుతున్నారు. దూర ప్రాంతాలనుంచి కుటుంబాలతో వచ్చినవారు స్మశానమని తెలియక శవాలపై కూర్చుని సముద్రం చూస్తూ ఆనందిస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా భీమిలి ప్రాంతం మత్స్యకారులు మృతి చెందిన వారిని పూడ్చే ప్రక్రియ స్మశానంలో నిర్వహిస్తున్నారు. శవాలు పాతి పెట్టిన స్థలం పాన్పుగా నిర్మించి అందులో తులసి మొక్క నాటుతారు. శవాలు గుట్టలను నేలమట్టం చేసి బారు యజమాని బార్ నడుపుతున్న విషయం మత్స్యకారులకు తెలిసి దాడికి దిగారు. విశాఖపట్నం నుండి భీమిలి వరకు మత్స్యకార గ్రామాల స్మశాన వాటికలు అన్ని సముద్రతీరంలో ఉంటాయి. ఈ హెూటల్ ను విశాఖపట్నంకు చెందిన ఒక ఎమ్మెల్యే కొనుగోలు చేసి స్థలం ఆక్రమణ కష్టమని తెలిసి వదిలిపెట్టారు. రాష్ట్రంలో పలుకుబడి ఉన్న వ్యక్తులు బార్ కొనుగోలు చేసి స్మశాన స్థలం పై పడ్డారు. మత్స్యకార నాయకులు అల్లిపల్లి నర్సింగ రావు, మైల్లపల్లి షణ్ముఖరావు, వాసుపల్లి కొండబాబు ఆధ్వర్యంలో స్మశానమును స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయం జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. భీమిలి ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లారు. సముద్ర తీరంలో అవంతి కొబ్బరి మొక్కలు నాటినప్పుడు స్మశాన స్థలం నాటవద్దని మత్స్యకారులు చెప్పగా వదిలిపెట్టారు. 500 సంవత్సరాల నుంచి పాతిన శవాలు భూమిలో ఉండగా శవాలపై బార్ అండ్ రెస్టారెంట్ నడుపుతున్న వ్యక్తిని అరెస్ట్ చేయాలని మత్స్యకారులు డిమాండ్ చేశారు.

## 17న అండర్ 17 చదరంగం రాష్ట్ర జట్టు ఎంపిక పోటీలు

నర్సీపట్నం, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్ : ఈనెల 17న అనకాపల్లిలో అండర్ 17 చదరంగం రాష్ట్ర జట్టు ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు టోర్నమెంట్ ఆర్గనైజర్ మరియు అనకాపల్లి జిల్లా చదరంగం సంఘం అధ్యక్షులు ఎం వెంకటేశ్వరరావు తెలిపారు. 17 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన విద్యార్థినీ విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొనేందుకు అర్హులన్నారు. ఈ పోటీలలో విజేతలైన ఇద్దరు బాలురు మరియు ఇద్దరు బాలికలను ఈనెల 20న జరిగే రాష్ట్రస్థాయి చదరంగం పోటీలలో పాల్గొంటారన్నారు . ప్రభుత్వ పాఠశాలలు మరియు కళాశాలలో చదివే విద్యార్థినీ విద్యార్థులకు ప్రవేశం ఉచితమన్నారు. ఈనెల 17న 9 గంటలకు అనకాపల్లిలోని శ్రీ విద్యాధరి పాఠశాలలో ప్రారంభమయ్యే ఈ పోటీలలో పాల్గొనే క్రీడాకారులు ఏపీ చెస్. ఓ ఆర్ జి వెబ్ సైట్ లో ఈ నెల 16లోగా పేర్లు నమోదు చేయించుకోవాలన్నారు. పూర్తి వివరాలకు 9676636661,8099098268 నంబర్లను ఫోన్ ద్వారా సంప్రదించాలన్నారు.

# భారత రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళులు

పాడేరు,ఏప్రిల్ 14,మేజర్ న్యూస్ :భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133 జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత, జాయింట్ కలెక్టర్ భావన వసిస్ట్ , సబ్ కలెక్టర్ ధాత్రి రెడ్డి. ఆదివారం స్థానిక పాత బస్టాండ్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అపర మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న రాజ్యాంగ నిర్మాణానికి చేసిన కృషిని ప్రశంసించారు. భారత రాజ్యాంగం దేశానికి భావితరాలకు దిక్సూచిగా నిలుస్తుందని చెప్పారు. అపర కుబేరుడైన, అతి పెద్దవాడైన సమస్యలు వచ్చినప్పుడు భారత రాజ్యాంగం వైపు చూస్తారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి జనార్ధన్, జిల్లా పంచాయతీ అధికారి కొండలరావు, తాసిల్దార్ కళ్యాణ్ చక్రవర్తి, ఎస్ డబ్ల్యూ అనందరాజు, కన్నబ్బాయి పలువురు వీఆర్వోలు, తదితరులు పాల్గొన్నారు .





## 74వ వార్డులోఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు, పాదయాత్ర



గాజువాక ,ఏప్రిల్ 14 మేజర్ న్యూస్:అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని సిద్దేశరం రోడ్డు కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి గాజువాక నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమర్ నాథ్ పూలమాల వేసి ఘన నివాళులార్పించారు. అనంతరం 74 వ వార్డు కార్పొరేటర్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తిప్పల వంశీ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల ప్రచార పాదయాత్రలో ఆయన పాల్గొన్నారు.రాబోయే సార్వత్రిక ఎన్నికలలో వైసీపీ పార్టీ గెలుపే లక్ష్యంగా రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి, గాజువాక అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గుడివాడ అమర్నాథ్ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. తిప్పల వంశీరెడ్డి వార్డు కార్యాలయం నుంచి ప్రారంభమైన ఈ పాదయాత్ర గౌరి సేవాసంఘం వీధి, రజక వీధి, సిద్దేశ్వరం, దల్లివానీపాలెం, కోన వానీపాలెం, వేంపల్ నగర్, వియ్యపువానిపాలెం, పల్లె పాలెం మీదగా అంబేద్కర్ నగర్ ప్రాంతంలో ముగిసింది. ఆదివారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మహిళలు ఆయనకు నీరాజనాలు పలికారు. ఈ ప్రచార పాదయాత్రలో మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పథకాలన్నీ మహిళల పేరు మీద అమలు పరిచారని మన సీఎం జగన్మోహన్ రెడ్డి మహిళా పక్షపాతి అని అన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్ళీ జగన్ మోహన్ రెడ్డిని అధికారంలోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం మరింతగా అభివృద్ధి చెందాలంటే ఈ ఎన్నికల్లో ప్రజలంతా ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని ఆయన కోరారు. పేద బడుగు బలహీన వర్గాలను ఆర్థికంగా ఆదుకున్న జగన్మోహన్ రెడ్డికి ఓటేసి రుణం తీర్చుకోవాలని మంత్రి అమర్నాథ్ విజ్ఞప్తి చేశారు. తను ఎన్నికల్లో గెలిపిస్తే గాజువాకను మరింతగా అభివృద్ధి చేస్తానని, నిత్యం మీకు అందుబాటులో ఉంటూ మీ కష్టసుఖాలను దగ్గరుండి చూసుకుంటానని హామీ ఇచ్చారు. వంశీరెడ్డి మాట్లాడుతూ గడిచిన ఈ ఐదేళ్ళలో రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అమలు చేసిన పథకాలు, నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనులను చూసి మళ్ళీ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డిని సీఎంగా గెలిపించాలని అదేవిధంగా నియోజకవర్గం నుంచి గుడివాడ అమర్నాథ్ ను ఎమ్మెల్యేగాను అలాగే విశాఖ ఎంపిగా బొత్స ఝాన్సీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వార్డు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, నియోజకవర్గ అదనపు ఎన్నికల పరిశీలకులు తిప్పల దేవన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు తిప్పల గురుమూర్తి రెడ్డి, చింతలపూడి వెంకటరామయ్యా, వార్డు అధ్యక్షులు ఎన్ వై నాయుడు తోపాటు అధిక సంఖ్యలో మహిళలు, యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

అచ్యుతాపురం ఏప్రిల్ 14 మేజర్ న్యూస్..మండలంలో మడుతూరు గ్రామంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు విశాఖ జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి మోటూరు శ్రీ వేణి మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా మడుతూరు గ్రామంలో ఆయన విగ్రహానికి పూలదండ వేసి నివాళు లర్పించడం జరిగిందిఈ సందర్భంగా విశాఖ జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి మోటూరు. హెచ్ వి శ్రీ వేణి మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఈ భారత దేశ నిర్మాణంలో రాజ్యాంగ రచనలో బడుగు బలహీనవర్గాలకు అండగా ఉండే విధంగా అనేక నిర్ణయాలు తీసుకున్నారు ఆ మహానీయుడు స్ఫూర్తిగా నేటి యువత అంతా ఉన్నత విద్యను చదివి ఈ దేశ అభివృద్ధిలో పాటుపడాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ మహిళా ఆర్గనైజేషన్ సెక్రటరీ పిల్లా వరలక్ష్మి తెలుగుదేశం పార్టీ నాయకులు సుంకర శ్రీనివాసరావు దళిత నాయకులు తట్టా శ్రీనివాసరావు, మార్లపల్లి సుజాత, తట్ట లోవ కుమారి మార్లపల్లి నాగేశ్వరరావు, కొత్తపల్లి సన్యాసినాయుడు జనసేన పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నీరుకొండ సంతోష్ తిమ్మా పాత్రుని గోవిందా



శనివాడ రాంబాబు ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు

# చట్టానికి విరుద్ధంగా అక్రమ నిర్మాణం

**- చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్న రెవెన్యూ అధికారులు**

**- కాసులకు కక్కుర్తి పడి అక్రమ నిర్మాణాలు చేపడుతున్న పట్టించుకోని రెవెన్యూ అధికారులు**



డుంబ్రిగుడ మేజర్ న్యూస్: మండల కేంద్రంలో అరకు పాడేరు ప్రధాన రహదారి ఎడమవైపున 1/ 70 చట్టానికి విరుద్ధంగా గిరిజననేతురులు అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్న రెవెన్యూ అధికారులు, పంచాయతీ అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. 1/70 గిరిజన ప్రాంతంలో చట్టానికి విరుద్ధంగా గిరిజననేతురులు శాశ్వత నిర్మాణాలు చేయకూడదని నిబంధనలు ఉన్నప్పటికీ వాటిని లెక్కచేయకుండా ఇష్టరాజ్యంగా రోడ్డుకు అనుకుని దుకాణాలు నిర్మించుకుంటున్నారు. వీటిపై రెవెన్యూ అధికారులకు స్థానిక గిరిజనులు అనేక ఫిర్యాదులు చేసిన పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని స్థానిక గిరిజనులు వాపోతున్నారు. చర్యలు తీసుకోకపోవడం పై రెవిన్యూ అధికారులకు ముడుపులు అందుతున్నాయని ఆరోపణాలు వెళ్ళు వెతుతున్నాయి. వెంటనే అధికారులు స్పందించి 1/70 చట్టానికి విరుద్ధంగా నిర్మాణం చేపడుతున్న కట్టడాలను నిలుపుదల చేయాలని స్థానిక గిరిజనులు కోరుతున్నారు. ఇప్పటికైనా చర్యలు తీసుకోకపోతే పాడేరు సబ్ కలెక్టర్ కు ఫిర్యాదు చేయనున్నామని స్థానికులు అంటున్నారు.

# తెలుగు యువత ఉపాధ్యక్షుడిగా ఏఎన్ ఆర్



గాజువాక,ఏప్రిల్ 14 మేజర్న్యూస్ గాజువాక నియోజకవర్గం తెలుగు యువత ఉపాధ్యక్షుడిగా ఏఎన్ఆర్ నియమిస్తున్నట్టు గాజువాక నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి పల్లా శ్రీనివాసరావు తెలుపుతూ నియమాక పత్రం అందజేశారు. ఆదివారం నాడు గాజువాక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో గాజువాక నియోజకవర్గంకు చెందిన 74వ వార్డ్ యువ నాయకుడు ఏ ఎన్ ఆర్ ను గాజువాక నియోజకవర్గం తెలుగు యువత ఉపాధ్యక్షుడుగా ( వైస్ ప్రెసిడెంట్ ) గా తెలుగుదేశం పార్టీ గాజువాక నియోజకవర్గ ఇంచార్జి పల్లా శ్రీనివాస రావు అదేశాలమేరకు విశాఖ జిల్లా తెలుగుయువత ప్రధానకార్యదర్శి మొల్లి పెంటిరాజు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో సమన్వయకర్త ప్రసాదుల శ్రీను, టి ఎన్ టి యు సి నాయకులు నమ్మి సింహాద్రి, పల్లా త్రినాద్, గాజువాక తెలుగుయువత అధ్య క్ష, ప్రధానకార్యదర్శులు బాలునాయుడు , ముమ్మడివరపు రాము తదితరులు పాల్గొని ఏ ఎన్ ఆర్ ను అభినందించారు.

# ముఖ్యమంత్రి పై రాళ్లదాడిని తీవ్రంగా ఖండించిన ఎమ్మెల్యే గణేష్

## నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన

నర్సీపట్నం, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్ : శనివారం సాయంత్రం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై జరిగిన రాళ్లదాడిని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ తీవ్రంగా ఖండించారు. ఆదివారం ఆయన వైసిపి పార్టీ నాయకులతో కలిసి నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు . ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై రాళ్లదాడి జరగడం, ఆయన ఎడమ కంటికి గాయం కావడం చాలా బాధాకరమన్నారు. రోజురోజుకు ముఖ్యమంత్రికి మరింత ప్రజాదరణ తోడవుతుండడంతో తెలుగుదేశం ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడుతుందన్నారు . జగన్మోహన్ రెడ్డితో ఒంటరిగా పోరాడలేక చంద్రబాబు నాయుడు జనసేన, బిజెపి పార్టీలను కలుపుకున్నా సరే ప్రజలు ఆదరించడం లేదని, బస్సు యాత్ర ద్వారా ముఖ్యమంత్రికి మరింత ప్రజాదరణ వస్తుండడం, విజయవాడలో పెద్ద ఎత్తున ప్రజలు ఆదరించడంతో తట్టుకోలేకపోతున్నారన్నారు. ఇటువంటి సంఘటన జరిగినా దానిని కూడా డ్రామా అని, నాటకాలని అయ్యన్నపాత్రుడు అంటున్నారని, అయితే అలిపిరిలో జరిగిన సంఘటన నాటకమేనా అని ప్రశ్నించారు. తెలుగుదేశం



హయాంలో దోపిడీలు, దుర్మార్గాలు చేసిన అయ్యన్నపాత్రుడు ఈ విధంగా మాట్లాడటం హాస్యాస్పదమన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా జగన్మోహన్ రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిని చేయాలని ప్రజలు ఇప్పటికే కృత నిశ్చయంతో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చింతకాయల సన్యాసి పాత్రుడు, మున్సిపల్ వైస్ చైర్మన్లు కోనేటి రామకృష్ణ, తమరాన అప్పలనాయుడు, పట్టణ వైసీపీ అధ్యక్షుడు యాకాశివ, కార్పొరేషన్ డైరెక్టర్ కర్రి శ్రీనివాస్, బేతిరెడ్డి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

### జగన్ పై దాడి నేపథ్యంలో..

## కళ్లకు గంతలు కట్టుకొని నిరసన

విశాఖపట్నం, ఏప్రిల్ 14 మేజర్ న్యూస్:వైస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజీవ్ ఆధ్వర్యంలో సీఎం జగన్ పై దాడికి నిరసనగా శనివారం రాత్రి చిన్న దుర్గాలమ్మ గుడి జంక్షన్ వద్ద కళ్ళకి గంతలు కట్టుకుని నిరసన తెలిపారు. జగన్ మోహన్ రెడ్డి పై జరిగిన దాడిని కోడి కత్తి 2.0 అంటూ విమర్శించిన అచ్చంనాయుడు వ్యాఖ్యలకి నిరసనగా చంద్రబాబు చిత్ర పటాలను తగలబెట్టారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షుడు అలుపన కనక రెడ్డి, వాసర్ల సుబ్రహ్మణ్యం, కొట్యాడ గంగాధర్, దుర్గా ప్రసాద్ పెద్ద సంఖ్యలో యువత పాల్గొన్నారు.

## అచ్యుతాపురంలో పోలీసులు నిబంధనలు



అచ్యుతాపురం ఏప్రిల్ 13 మేజర్ న్యూస్.. మండలంలో అచ్చుతాపురం జంక్షన్లో స్థానిక సి.ఐ ఎమ్ . బుచ్చి రాజు, ఎస్ ఐ లు నారాయణరావు, రామారావు తమ సిబ్బందితో కలిసి శనివారం ముందు రోజు జరిగిన ఎక్సిడెంట్ పరిగణనలోకి తీసుకొని ఇక నుంచి అలాంటివి జరగకుండా చూడాలని ముందుస్తు చర్యలు తీసుకుంటున్నారు.సిఐ ఎమ్ బుచ్చి రాజు మాట్లాడుతూ రోడ్డు పై ఉన్న పంచాయితీ స్థాయిలో ఉన్న షాపులను మెసయ్యపేట, అచ్చుతాపురం పంచాయితీ అధికారులచే వెనక్కి జరిపించాలని వారికి తెలియజేశారు.ఇక నుంచి రోడ్డు కు అడ్డంగా ఎటువంటి కారులు,ఆటోలు, బైకులు పెడితే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

### 'అంబేద్కర్ సేవలు అజరామరము

## ఘనంగా 134వ జయంతి



విశాఖపట్నం,ఏప్రిల్,14, మేజర్న్యూస్:భారతదేశం తో పాటు ప్రపంచ దేశాలకు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అందించిన సేవలు అజరామరమని విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయము సలహామండలి సభ్యులు, డాక్ యార్డ్ కేటీబీ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు జాతీయ జర్నలిస్ట్ ల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు కొనియాడారు.134వ జయంతిని పురస్కరించుకుని శ్రీను బాబు కేటీబీ కళా క్షేత్రం తో పాటు పలు ప్రాంతాల్లో అంబేద్కర్ చిత్రపటము వద్ద ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీను బాబు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్అనేక సంస్కరణలకు ఆద్యుడన్నారు.దళితుల సంక్షేమం కోసం పోరాడిన యోధుడని పేర్కొన్నారు. ఆయనలోని నాయకత్వ లక్షణాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఐదు వేల సంవత్సరాల ఈ జాతి చరిత్ర గతిని తిరగరాసి, నీకోసం నాకోసం మొత్తం జాతి సమానత్వం కోసం తుది శ్వాస దాక అలుపెరగని పోరాటం చేసి, కేవలం చదువే ఆయుధంగా అంటరానితనం, కుల వివక్షపై రాజీలేని పోరాటం చేసిన మేరునగ ధీరుడు లాంటి అంబేత్కరులు తయారు కావాలని, మళ్ళీ మన దేశంలో ఆయన జన్మించాలని శ్రీను బాబు ఆకాంక్షించారు.

## ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై దాడి దుర్మార్గపు చర్య



మర్రిపాలెం, మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై దాడి దుర్మార్గపు చర్య అని, ఇలాంటి దాడులు అమానావీయమని పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ ఖండించారు. చంద్రబాబు ప్రోద్భలంతోనే సీఎం పై దాడి చేసారని ఆరోపించారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం పరిధిలో మేమంతా సిద్ధం బస్సు యాత్రలో సీఎం పై జరిగిన దాడికి, ఎన్ ఏ డీ వైసీపీ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు నే వెన్నుపోటు పొడిచిన చంద్రబాబు కు దాడులకు పాల్పడడం అలవాటే అని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ని అంతమొందించడానికే కుట్ర చేసారని విమర్శించారు. టీడీపీ ఎన్ని కుట్రలు చేసిన, సీఎం భయపడరని అన్నారు. రాష్ట్ర ప్రజలంతా సీఎం వైపే ఉన్నారని, ప్రజలే ఆయన్ని రక్షించుకుంటారని తెలియజేసారు. సార్వత్రిక ఎన్నికల్లో 175 కి 175 సీట్లు వైసీపీ సాధిస్తుందని అన్నారు. వైసీపీ సభలకు జనం నుంచి వస్తున్న స్పందనను ఓర్వలేక దాడులకు పాల్పడుతున్నారని విమర్శించారు. భౌతిక దాడులకు పాల్పడడం వైసీపీ సంస్కృతి అని అన్నారు. విష సంస్కృతి విడనాడితే టీడీపీ కే మంచిదని హితవు పలికారు. టీడీపీ దుర్మార్గపు చర్యలను ఖండిస్తున్నామ న్నారు. జీవీఎంసీ డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ మాట్లాడుతూ టీడీపీ అధినేత చంద్రబాబు నేతృత్వంలోనే దాడులు జరిగాయాని ఆరోపించారు. ఓట్లు కోసం టిడిపి విష రాజకీయాలకు పాల్పడుతున్నా రని విమర్శించారు. రాష్ట్రంలో వైసీపీ క్లీన్ స్వీప్ చేస్తుందని, టీడీపీ తుడుచుపెట్టుకుపోతుందన్నారు. ఈనిరసన కార్యక్రమంలో మహిళా కార్యకర్తలు చంద్రబాబు చిత్రాన్ని దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో 14 వార్డులకు సంబందించిన కార్పొరేటర్లు, నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలలో పాల్గొన్న

## కంబాల జోగులు,చిక్కాల రామారావు.



పాయకరావుపేట ఏప్రిల్ 14 మేజర్ న్యూస్.మండలంలోని పెంటకోట,పెదరామభద్రపురం,అరట్లకోట,చిన్న నరసాపురం గ్రామాల్లో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకలలో రాజాం ఎమ్మెల్యే, పాయకరావుపేట వైసిపి అభ్యర్థి కంబాల జోగులు, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు ముఖ్య అతిథులుగా పాల్గొని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలి

**-జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి**



అనకాపల్లి, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్:అంబేద్కర్ మనకు ఇచ్చిన రాజ్యాంగం స్ఫూర్తితో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి పిలుపునిచ్చారు. బాబాసాహెబ్ డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకొని ఆదివారం ఎస్.సి. సంక్షేమ శాఖ ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ గూర్చి చెప్పాలంటే ఒక రోజు కూడా చాలదని ఆయన ఆశయాలు ఆదర్శాలు మన జీవనశైలిలో పాటించాలన్నారు. మన గ్రామం జిల్లా రాష్ట్రం దేశం అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ప్రజల దృష్టికి వచ్చిన ఏ సమస్యనైనా జిల్లా యంత్రాంగానికి తెలియజేస్తే వెంటనే పరిష్కరిస్తామన్నారు. భారతదేశం ఉన్నంతకాలం అంబేద్కర్ పేరు చిరస్థాయిగా ఉంటుందన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ డిడి టి.అజయ్ బాబు, సోషల్ వెల్ఫేర్ హాస్టల్ వెల్ఫేర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డైట్‌లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి



అనకాపల్లి, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్: డైట్ కళాశాల ప్రాంగణంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు డైట్ ఎన్.ఎస్.ఎస్ యూనిట్ విద్యార్థిని విద్యార్థుల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ డాక్టర్ దాడి రత్నాకర్, కళాశాల ప్రిన్సిపాల్ వైకుంఠ రావు పాల్గొని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ అంబేద్కర్ జీవిత చరిత్ర ఎంతో స్ఫూర్తిదాయకం అని కొనియాడారు. విద్యార్థిని విద్యార్థులు ఆయన నియమాలను ప్రసంగిస్తూ, ఆయన ఒక భారతీయ న్యాయ నిపుణుడు, ఆర్థికవేత్త, రాజకీయవేత్త, రచయిత, సామాజిక సమాచారకర్త అని పేర్కొన్నారు. అతను అడుగులు విడిచిన నేల పై మనం జీవిస్తున్నందుకు గర్వపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డైట్ ఎన్.ఎస్.ఎస్ యూనిట్ కార్యక్రమ అధికారి బి.సుధీర్ కుమార్, డైట్ ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ కె .మోహన్ రావు, డైట్ ఎన్.ఎస్.ఎస్ యూనిట్ 30 మంది వాలంటీర్లు పాల్గొన్నారు.

## పద్మనాభం మండలంలో ఊరూరా అంబేద్కర్ జయంతి వేడుకలు



పద్మనాభం,ఏప్రిల్ 14,మేజర్ న్యూస్: మండలంలో పలు గ్రామాలలో దళిత సంఘాల నాయకులు భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల వికాసానికి అలుపెరుగని కృషి చేసిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కె.రాంబాబు, మండల వైసీపీ అధ్యక్షుడు కె.లక్ష్మణరావు, దళిత సంఘ అధ్యక్షుడు ఈర్ల ఈశ్వరరావు,వైస్ ఎంపీపీ రాజేశ్వరి పద్మనాభం జంక్షనులో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అలాగే పాండ్రంగి, రెడ్డిపల్లి,పొట్నూరు, బాందేవుపురం గ్రామాలలో అంబేద్కర్ జయంతి వేడుకలను వైసీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఆదిబాబు,మరగడ అప్పారావు పద్దు, నారాయణరావు, అప్పలరాజు, సత్యనారాయణ, పాల్గొన్నారు.


వైఎస్సార్‌సీపీను గెలిపించండి.

అభివృద్ధిలో భాగంకండి


## వెంకటరమణ పేటలో గడప గడపకు ఎన్నికల ప్రచారం.



అనకాపల్లి, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్: గడప గడపకు కార్యక్రమంలో భాగంగా అనకాపల్లి మండలం గోపాలపురం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న వెంకటరమణ పేటలో ఎన్నికల ప్రచారంలో భాగంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి అవ్వాలని అలాగే అనకాపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాల నాయుడుని రెండు గుర్తులను కూడా ఫ్యాన్ గుర్తుపై వేసి నియోజవర్గ, గ్రామ అభివృద్ధిలో భాగం అవ్వాలని ప్రతి గడప గడపకు వెళ్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జెర్రిపోతుల లక్ష్మి, వార్డు సభ్యులు బంటు శివనాయుడు, జెర్రిపోతుల రమణ, జెర్రిపోతుల శంకర్రావు, గొర్లి రమణ అప్పారావు, సేనాపతి రామనాయుడు, స్కూల్ కమిటీ వైస్ చైర్మన్ సేనాపతి సత్తిబాబు, గొర్లి అప్పారావు, గొర్లి తాతారావు, గొల్లవిల్లి వెంకట్, దుల్ల అప్పలరాజు, జెరిపోతుల పైడిరాజు, కర్రి సోమునాయుడు వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ఓటు వేయమని అడిగే నైతిక హక్కు జగన్‌కు లేదు

**- ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొలతాల రామకృష్ణ**

**తమ్మయ్య పేట**

**- వేట జంగాల పాలెంలో హోరెత్తిన గ్రామసభలు**



అనకాపల్లి, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్: మండలంలో తమ్మయ్యపేట, వేట జంగాల పాలెం గ్రామాల్లో శనివారం సాయంత్రం నిర్వహించిన సమావేశాల్లో తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొలతాల రామకృష్ణ, ఎంపి అభ్యర్థి సీ ఎం రమేష్ తనయుడు రీత్విక్ ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొణతాల రామకృష్ణ కి స్థానిక మహిళలు అడుగడుగునా హారతులు ఇస్తూ బ్రహ్మరథం పట్టారు. ఈ కార్యక్రమంలో కొలతాల రామకృష్ణ మాట్లాడుతూ ఇంతటి ఘన స్వాగతంతో స్వాగతం పలికిన ఆడపడుచులందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని నేను ఎంపీగా ఉన్న కాలంలో మీ గ్రామాల్లో ఎంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. మొదటి నుంచి కూడా మీ గ్రామ నాయకులతో ఉన్న సంబంధాలు మంచి తీపి జ్ఞాపకాలని అన్నారు. ఒక్క ఛాన్స్ అని గద్దెనెక్కిన జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడని, ఎన్నికల ముందు పూర్తి మధ్యపాన నిషేధం అన్న వ్యక్తి ఈరోజు ఆ సారా వ్యాపారాన్ని ముఖ్యంగా చేసుకొని బినామీల పేరుతో సొంత కంపెనీలు సొంత బ్రాండ్లు మద్యంతో మీ భర్తలను మీ పిల్లలను నాశనం చేశాడని అన్నారు. గడచిన ఈ రెండేళ్ల కాలంలో మద్యానికి బానిసై సుమారు 300 మంది చనిపోయారని అన్నారు. సంపూర్ణంగా మద్యపానం నిషేధించిన తర్వాతే నేను మళ్ళీ ఓటు అడగడానికి వస్తానని చెప్పిన జగన్ ఏ విధంగా ఓటు అడుగుతున్నాడని, ఓటు వేయమని అడిగే నైతిక హక్కును కోల్పోయాడని అన్నారు. మోడీ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 3000 రూపాయలు ఉన్న వృద్ధాప్య పెన్షన్ 4000 రూపాయలు, అలాగే 18 సంవత్సరాల నుండి ఆడపిల్లలకు నెలకు 1500 రూపాయలు, ఆడపడుచులకు ప్రతి ఇంటికి మూడు గ్యాస్ సిలిండర్లు, ఉచితంగా మీ ప్రాంత రైతులకు సంవత్సరానికి 20 వేల రూపాయలు చొప్పున ఐదు సంవత్సరాల వరకు లక్ష రూపాయలు రుణ పెట్టుబడులు ఇస్తామని అన్నారు. ప్రస్తుతం ఉన్న వాలంటరీ వ్యవస్థ ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పునరుద్ధరణ చేసి పదివేల రూపాయలు జీతం ఇస్తామని అన్నారు. ఇప్పుడున్న వాలంటీర్లకు పదివేల రూపాయలు ఇచ్చి వారితో రాజీనామాలు చేయించి వారి జీవితాల మీద దెబ్బతీస్తున్నాడని ఇటువంటి రాక్షసపాలనను అంతమొందించాలంటే కూటమిలో భాగంగా ఎమ్మెల్యే అభ్యర్థిగా నాకు గాజు గ్లాస్ గుర్తుపై ఓటు వేయాలని, అలాగే ఎంపీ అభ్యర్థిగా సీఎం రమేష్ కి కమలం పువ్వు గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు నంబారు శ్రీను, కడిమి గణేష్, పూడి చిన్నారావు, తెలపోలు గోవింద, గంగుపాం జగదీష్, బంటు రవి, బాబి, చేక్కల శ్రీను, వెంకట అప్పారావు, స్వరూప, నందారపు సూరిబాబు, తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు

## అంబేద్కర్ కు ఘన నివాళులు అర్పించిన మాజీ మంత్రి కొణతాల



అనకాపల్లి, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్: అంబేద్కర్ 133 వ జయంతి వేడుకలలో భాగంగా అనకాపల్లి పట్టణంలోని గవరపాలెం అంబేద్కర్ నగర్, భీముని గుమ్మం, నెహ్రూ చౌక్, రామచంద్ర థియేటర్, తుమ్మపాల తదితర పలుచోట్ల అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణతో పాటుగా ఎంపీ అభ్యర్థి సీఎం.రమేష్ తనయుడు రుత్విక్, మాజీ ఎమ్మెల్యే గోవింద సత్యనారాయణ , మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీష్ డాక్టర్ తదితరులు పాల్గొని బాబాసాహెబ్ అంబేద్కర్ కు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కొణతాల మాట్లాడుతూ భారతదేశం ఎంతో పటిష్టమైన దేశంగా వివిధ మతాలు, వివిధ కులాలు, వివిధ ప్రాంతాలు, వివిధ సంస్కృతులు ఉన్నా అందరం కలిసి మెలిసి ఉన్నామంటే ఈ దేశానికి పునర్జీవనం ఇచ్చింది డాక్టర్ బాబాసాహెబ్ రూపొందించిన రాజ్యాంగమని ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామిక దేశాల్లో మన భారతదేశం ఒకటని, ఆ ప్రజాస్వామ్య విలువలను కాపాడుకుంటూ ఒక ఆరోగ్యవంతమైన ప్రజాస్వామ్యంగా మనము ముందుకు వెళ్తున్నామని అన్నారు. పక్కనే ఉన్న పాకిస్తాన్ ని చూస్తే నిత్యం గొడవలతో ప్రభుత్వాలు పడిపోవటం ప్రజాస్వామ్యం పూర్తిగా నేలమట్టమైన పరిస్థితి చూస్తున్నామని, మన భారతదేశంలో మాత్రం ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన ప్రజాస్వామ్యంగా నిలిచిందని, భారతదేశానికి స్వతంత్రం వచ్చాక దేశానికి స్వరాజ్యం తీసుకొచ్చి బలమైనటువంటి గట్టి ప్రజాస్వామ్య దేశంగా నిలువరింపబడింది అంటే దానికి కారణం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఇచ్చినటువంటి రాజ్యాంగం అని కొనియాడారు. ఈరోజు మన భారతదేశంలో బలహీనవర్గాలు, దళిత వర్గాలు ఈ సమాజంలో సమపాలనను చేసుకుంటూ మాది భారతదేశం అనే చెప్పుకునేటంత గర్వంగా రాజ్యాంగం ఇచ్చారంటే అది డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని కనుక అంబేద్కర్ 113 వ జయంతి పురస్కరించుకొని ఈ ఘనమైన నివాళులర్పించడం మనం చేసుకున్న అదృష్టమని అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్బవరపు గణేష్ , దయాల్ రాజు, మాదం శెట్టి నీలబాబు, దూలం గోపి, పలు దళిత సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విజ్ఞాన ఘని, స్ఫూర్తి ప్రదాత

**- జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ.**



విశాఖపట్నం ఏప్రిల్ 14: భారత రత్న డా. భీంరావ్ రాంజీ అంబేద్కర్ భారత దేశ చరిత్ర లోనే ఒక ప్రత్యేకమైన వ్యక్తి అని, ఈ దేశానికి రాజ్యాంగాన్ని అందించిన రాజ్యాంగ శిల్పి అని, విజ్ఞాన ఘని అని, ఆయన జీవిత చరిత్ర ప్రతి ఒక్కరికి ఆదర్శమని, వారు అందరికి స్ఫూర్తి ప్రదాత అని జివిఎంసి కమీషనర్ సిఎం.సాయికాంత్ వర్మ అన్నారు. ఆదివారం ఆయన జివిఎంసి అదనపు కమీషనర్ కె.ఎస్.విశ్వనాధన్ తో కలసి జివిఎంసి ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకల కార్యక్రమాన్ని నిర్వహించి, అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ మాట్లాడుతూ జివిఎంసి అంబేద్కర్ జయంతి వేడుకులను జరుపుకుంటున్నందుకు ఆనందగా ఉందన్నారు. భారతదేశ నాయకులందరిలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఒక ప్రత్యేకమైన వ్యక్తి అని, ఈ దేశానికి వారు నిర్మించి అందించిన రాజ్యాంగాన్ని ఎప్పటికి చరిత్రలో నిలిచి అందరికి ఆదర్శప్రాయంగా ఉంటుందన్నారు. అంటరానితనం, కుల నిర్మూలనకు ఆయన ఏంతో కృషి చేశారన్నారు. అంబేద్కర్ ఎన్నుకున్న మార్గం ఎంతో విలువలతో కూడుకున్నదని, ఈ దేశంలో ఆయన విజ్ఞానమే ఆయనకు న్యాయశాఖ మంత్రిగా వరించిందన్నారు. ఆయన పరిజ్ఞానం, న్యాయశాస్త్రంపై వున్న పట్టు అందరికి స్ఫూర్తిదాయకమని, అంబేద్కర్ జ్ఞానాన్ని, యువత సముపార్జన చేసుకుంటే ప్రతి ఒక్కరు ఒక గ్రేట్ స్కాలర్ అవుతారన్నారు. అంబేద్కర్ సంపాదన ఆయన పుస్తకాలేనన్నారు. న్యాయవాదిగా, అధ్యాపకుడిగా, అర్థికవేత్తగా, న్యాయ, సామాజిక, ఆర్థిక శాస్త్రాలలో ఎన్నో పరిశోధనలు చేసి ఈ దేశానికి అందించారని కమీషనర్ తెలిపారు. అనంతరం అదనపు కమీషనర్ కె.ఎస్.విశ్వనాధన్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలు అందరికి స్ఫూర్తిదాయకమని, ఆయన రచించిన రాజ్యంగ అవలంబనతో భారత దేశం ప్రపంచంలోనే ఇప్పుడు సూపర్ పవర్ స్థాయికి చేరుకుంటుందన్నారు. సామాజిక న్యాయానికి ఆయన రచించిన రాజ్యాంగం ఒక ప్రతీకగా నిలిచిందని, వారి స్ఫూర్తి తో అందరం కుల వివక్ష లేకుండా దేశ సామరస్యానికి దోహద పడాలన్నారు. అనంతరం జివిఎంసి ఎస్.సి. ఎస్.టి. ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు వై.మూర్తి, బాబురావు, చంద్ర శేఖర్ మాట్లాడుతూ అంబేద్కర్ జీవిత చరిత్రను ప్రతి ఒక్కరు తెలుసుకుని స్ఫూర్తిని పొందాలన్నారు. ఈ దేశానికి రాజ్యాంగాన్ని అందించిన అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతే కాకుండా ఆయన ఒక మహా శక్తి అని, జివిఎంసిలో అంబేద్కర్ జయంతి వేడుకులను ఘనంగా నిర్వహించినందుకు సభ్యులు కమీషనర్ కు కృతజ్ఞతలు తెలుపుతూ జ్ఞాపికను అందించారు. అనంతరం ఎస్.సి. ఎస్.టి. ఎంప్లాయిస్ పిల్లలు ఇంటర్మీడియట్ లో అత్యధిక మార్కులు సాధించినందుకు గాను మువ్వల తేజస్విని, నల్ల వినయ్ కుమార్, భావనాశ్రీ లకు ఒకొక్కరికి రూ.3,000/- చొప్పున నగదు బహుమతులను కమీషనర్ చేతుల మీదుగా జివిఎంసి ఎస్.సి. ఎస్.టి. ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు అందించగా కమీషనర్ ఆ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ లు డాక్టర్ వై.శ్రీనివాస రావు, ఎస్.ఎస్.వర్మ, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, ఎగ్జామినర్ అఫ్ అకౌంట్స్ వాసుదేవ రెడ్డి, ఎఫ్.ఎ.అండ్ ఎ.ఒ. మల్లికాంబ, సెక్రటరీ నల్లనయ్య, డిడిహెచ్ ఎం.దామోదర్రావు, యుసిడి - పిఒ డి.లక్ష్మి, డిపిఒలు చంద్రిక, ఎం.వి.డి. ఫణిరాం, ఎఎంఒహెచ్ డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ ఎన్.కిశోర్, ఎ.ఒ. పద్మజ, జివిఎంసి ఎస్.సి. ఎస్.టి. ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు వెంకటలక్ష్మి ,కాకర్ల శ్రీను, సుధాకర్, గణపతి ఇతర ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాలకు ఆదర్శమూర్తి భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్

**- జిల్లా ఎస్పీ కె.వి. మురళీకృష్ణ.**



అనకాపల్లి, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్: భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 133వ జయంతిని జిల్లా పోలీసు కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ పాల్గొని డా? బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి, పుష్పాలు సమర్పించి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు ఆరాధ్య దైవం, దేశంలోని అన్ని వర్గాలకు ఆదర్శమూర్తి, ఉన్నత వర్గాల నుండి వివక్ష ఎదుర్కొంటూ, ఎన్ని ఇబ్బందులు వచ్చినా లక్ష్య సాధనలో వెనుకంజ వేయకుండా, ఉన్నత చదువులు చదివి, భారత దేశానికి రాజ్యాంగాన్ని రూపకల్పన చేసిన మహనీయుడు అని అన్నారు. బీఆర్ అంబేద్కర్ జయంతిని నిర్వహించుకోవడం దేశ పౌరులుగా మనందరి బాధ్యతన్నారు. అన్ని వర్గాలకు సమానత్వం ఉండాలని, సమాన వేతనాలు ఉండాలని అందరికీ రాజ్యాంగం ద్వారా హక్కులను కల్పించారన్నారు. మహిళలకు ఎక్కడ సమున్నత స్థానం ఉంటే అక్కడ అభివృద్ధి ఉంటుందని భావించి, రాజ్యాంగంలో స్త్రీలందరికీ చదువుకునే హక్కు ఇవ్వటం ద్వారానూ, బడుగు, బలహీన వర్గాలకు రిజర్వేషన్ కల్పించడం, హక్కులు కల్పించడం ద్వారానూ ఆయన సమ సమాజ నిర్మాణానికి పునాదులు వేశారు అన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమలుతో దేశంలో కుల, మత, లింగ విభేదాలు లేకుండా అందరికీ సమాన హక్కులు, సమాన వేతనాలు, సమానత్వంను కల్పించిన మహనీయుడని, అంబేద్కర్ చూపిన మార్గంలో తామంతా పునరంకితులమై, సమాజానికి, దేశానికి అవసరమైన సేవలందించేందుకు ఎల్లవేళలా సిద్ధంగా ఉంటామని జిల్లా ఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎస్.అప్పలరాజు, అనకాపల్లి టౌన్ ఇన్స్పెక్టర్ జి.శంకర్రావు, అనకాపల్లి రూరల్ సీఐ ఎస్. ధనుంజయ రావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ సిహెచ్.సంజీవరావు, అనకాపల్లి రూరల్ ఎస్సై జి.తేజేశ్వరరావు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు, పుష్పాలు సమర్పించి, ఘనంగా నివాళులు అర్పించారు.

## ముత్యాలమ్మపాలెంలో గ్రామ సభ



పరవాడ , ఏప్రిల్ 14,మేజర్ న్యూస్ :మండలంలో గల ముత్యాలమ్మపాలెం సచివాలయంలో జరిగిన గ్రామ సభ కు గ్రామ సర్పంచ్ ,ఉమ్మడి జీల్లా పంచాయతీ సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు చింతకాయల సూజాత అధ్యక్షతన జరిగిన గ్రామ సభలో మొదటి గా భారత రత్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీ ఆర్ అంబేద్కర్ చిత్ర పఠానికి ఘనంగా నివాళులు అర్పించారు. గ్రామ సభ ను ఉద్యచించి చింతకాయల సూజాత ముత్యాలు వేసవి కాలం కాబట్టి నీటి ఎద్దడి లేకుండా తగు చర్యలు తీసుకోవాలి అని గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని గ్రామ కార్యదర్శి గారికి మరియు గ్రామ సచివాలయం సిబ్బంది కి పలు చూసనలు జారి చేశారు. ఈ గ్రామ సభకు గ్రామ కార్యదర్శి పి రమేష్ ,గ్రామ మాజీ సర్పంచ్ రాష్ట్ర పంచాయతీ రాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు చింతకాయల ముత్యాలు ,మాజీ ఎంపిటీసి అమ్మోరు ,మాజీ కోఆపరేటివ్ బ్యాంకు డైరెక్టర్ సూరాడ ముత్యాలరావు ,వార్డు మెంబరు ఒలిశెట్టి పోల్లమ్మ, గ్రామ నాయకులు ఒలిశెట్టి తాతారావు , సమ్మంగి సోమేశ్వరరావు ,ఒలిశెట్టి అప్పలరాజు ,కణితి చినసోమేష్ , చింతకాయల అప్పారావు ,చింతకాయల దేముడు ,చింతకాయల రామూర్తి సమ్మంగి అప్పలరాజు ,సమ్మంగి ముత్యాలు , సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## భరణికం పంచాయతీలో ఎమ్మెల్యే అదీప్ రాజ్ పర్యటన



పరవాడ ఏప్రిల్ 14 మేజర్ న్యూస్నాల్గోవ రోజు పెందుర్తి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి అన్నంరెడ్డి అదీప్ రాజ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా భరణికం, కట్టవానిపాలెం, బాపడుపాలెం గ్రామాల్లో పర్యటించారు. ఆయా గ్రామాల్లో ప్రజలతో ఎమ్మెల్యే అదీప్ రాజ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు గడిచిన ఐదు సంవత్సరాల లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేశారన్నారు. మే 13 న జరగబోయే ఎన్నికలలో ఎంపీ, ఎమ్మెల్యే ఓటును ఫ్యాన్ గుర్తుపై వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఎంపీగా ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు, ఎమ్మెల్యేగా నేను పోటీ చేస్తున్నానని ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఎమ్మెల్యేగా నాకు మరో అవకాశం ఇస్తే పెందుర్తి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. గడిచిన ఐదు సంవత్సరాల లో భరణికం పంచాయతీలో అభివృద్ధికి గాను 1 కోటి 94 లక్షల రూపాయలు ఖర్చు చేశామని , అలాగే సంక్షేమం ద్వారా 10 కోట్ల 76 లక్షల రూపాయలు ప్రజలు లబ్ధి పొందారని అని అన్నారు. నిన్నటి రోజున విజయవాడ లో జరిగిన సంఘటన చాలా బాధాకరమైన విషయమని, మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మీద రాళ్ల దాడి చేయడమైనటువంటిది చూస్తుంటే , మన రాష్ట్రంలో ఉన్న ప్రతిపక్షాలు ఎంతగా దిగజారిపోతున్నాయని ఈ సంఘటన ద్వారా తెలుస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారి మీద జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీఈసీ సభ్యులు పైల శ్రీనివాసరావు , పరవాడ జడ్పీటీసీ పైల సన్యాసిరాజు , రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బైలపూడి భగవాన్ జై రాం , భరణికం సర్పంచ్ పెదశెట్టి పూజా శేఖర్ ,మండల పార్టీ అధ్యక్షులు కోన రామారావు, మండల జి సి ఎస్ కన్వీనర్ వెన్నెల సన్యాసిరావు, గొర్లివాన్నిపాలెం సర్పంచ్ గొర్లి గోపి అమ్మలు, కలపాక ఎంపీటీసీ సప్ప ప్రభ సన్యాసిరావు, భరణికం ఉప సర్పంచ్ వడిసల కనకరాజు, పెందుర్తి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పైల అప్పలనాయుడు,బండారు శ్రీను, పైల రేగరావు, భరణికం వార్డ్ మెంబెర్ లు నేతల అప్పారావు, ప్రగాఢ పెంటరావు, జెర్రిపోతుల రవి, పిల్ల రాజు, కడవల వరలక్ష్మి, పెదశెట్టి వరలక్ష్మి, బోండా సతీష్, బోండా మని, వై.సి.పి నాయకులు , కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం.

**- అనకాపల్లి అసెంబ్లీ అభ్యర్థి మలసాల భరత్ కుమార్.**



అనకాపల్లి, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్: అనకాపల్లి నియోజకవర్గ వైస్సార్సీపీ పార్టీ కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా అసెంబ్లీ అభ్యర్థి మలసాల భరత్ కుమార్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అనకాపల్లి జీవీఎంసీ 83 వ వార్డు కార్పొరేటర్ జాజుల ప్రసన్న లక్ష్మి పరిధిలో ఏఎమ్సి కాలనీ, భీమునిగుమ్మం, గవరపాలెం అంబేద్కర్ నగర్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు అనకాపల్లి పార్లమెంట్ అభ్యర్థి బూడి ముత్యాల నాయుడు, అసెంబ్లీ అభ్యర్థి మలసాల భరత్ కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మలసాల భరత్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఔన్నత్యాన్ని వివరించారు. అంబేద్కర్ యొక్క అత్యుత్తమ విద్యాభ్యాసం అట్టడుగు వర్గాలకు మద్దతు ఇవ్వడానికి అతనిని ప్రేరేపించిందని, అణగారిన వర్గాల అభ్యున్నతికి అంకితమైన సంఘాలు, వార్తాపత్రికలను స్థాపించారు అన్నారు. హిందూ మతాన్ని వదిలేసి స్వతంత్ర లేబర్ పార్టీని స్థాపించారని, సామాజిక న్యాయం సాధన కోసం అలుపెరగని పోరాటం సాగించారని అన్నారు. స్వతంత్ర భారతదేశంలో తొలి న్యాయశాఖ మంత్రిగా నియమితులయ్యారన్నారు. రాజ్యాంగాన్ని రూపొందించారని, జాతీయ పతాకంలో అశోక ధర్మ చక్రం , మూడు సింహాల సూచన అంబేద్కర్ దే అన్నారు. అంబేద్కర్ దేశంలోని పేద, బడుగు బలహీన వర్గాలకు ఎంతో మేలు చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ బోర్డు చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్, పట్టణ పార్టీ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు, 83వ వార్డ్ ఇంచార్జ్ జాజుల రమేష్, ఎంపీపీ గొర్లి సూరిబాబు, కశింకోట ఎంపీపీ కలగా లక్ష్మి గున్నయ్య నాయుడు, 81 వ వార్డు ఇంచార్జ్ కొణతాల భాస్కర్, సూర్యనారాయణ మూర్తి దేవస్థానం చైర్మన్ కేఎం నాయుడు, విల్లూరి శివసూరి, అనకాపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గొల్లవిల్లి శ్రీనివాసరావు, పలకా సత్యనారాయణ, కోరుకొండ రాఘవ, లాయర్ నర్సింగరావు, ఆది ఆంధ్ర సంఘం సమ్మంగి కనకారావు, బెల్లానా అనురాధ, కటారి నూకరాజు, బండి ఆనంద్, , ఉగ్గిన అప్పారావు, కోరుకొండ కన్నారావు, కోన ఉమా, డొంక సత్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.